GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 06-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# భాగ్యనగరంలో భారీ వాన

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రాజధాని నగరం హైదరాబాద్?లో సోమవారం రాత్రి సమయానికి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాత్రి 8.30 నుంచి నెమ్మదిగా ప్రారంభమైన వాన జోరందుకుంది. ఫలితంగా నగరంలోని అనేక ప్రాంతాల్లో భారీగా వాన కురుస్తోంది. మిన్ను విరిగి మీద పడ్డట్టుగా ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, మణికొండ, మెహదీపట్నం, హైటెక్ సిటీ, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కూడా చిరుజల్లులు కురిశాయి. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో భారీగానే వర్షం కురుస్తోంది.



# తిండి కోసం వెళ్లి తిప్పలు పడ్డారు

- పిస్తా హౌస్ రెస్టారెంట్ లో పురుగుల కలకలం

**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ పరిధిలోని ఆదివారం రాత్రి బాగా ఆకలిగా ఉందని పిస్తా హౌస్ హోటల్ లో తినడానికి వెళ్లిన యువకులకు వేడి వేడి బిర్యానీ లో పురుగు దర్శనం ఇవ్వడంతో వారు ఆవకాయ్యారు. ఆకలితో వస్తే పురుగులతో కలిపిన బిర్యానీ ఏంటి అని ఆరా తీస్తే, విద్యుత్ దీపాల నుండి వచ్చాయని బాధ్యత రహితంగా వ్యవహరించడమే కాకుండా ఆ యువకులతో దురుసుగా ప్రవర్తించారు అని యువకులు తెలిపారు. హోటల్ యాజమాన్యం, పరిశుధ్యం విషయంలో ఏ మాత్రం శ్రద్ధ పెట్టటం లేదు అని మున్సిపల్ కమిషనర్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే హోటల్ ను తనిఖీ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటల్స్ పైన తగిన చర్యలు తీసుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కొండాపూర్ మండలం భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

- ఒక నెలలో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం
- భూ సమస్యల దరఖాస్తుల అనంతరం అధికారుల క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి
- భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి , (క్రైమ్ మిర్రర్):** భూ భారతి రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టీజీఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలు ప్రారంభించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్ పల్లి, అలియాబాద్ గ్రామల్లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు,

మిగతా 2లో

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి- బండమీది కిరణ్**

**నూతన బూత్ కమిటీల ఎన్నిక**

**సంస్థాన్ నారాయణపూర్, మే 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ బీజేపీ మండల కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 102 వ బూత్ అధ్యక్షులుగా అచ్చిని రవికుమార్,103వ బూత్ అధ్యక్షులుగా పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్,107వ బూత్ అధ్యక్షులుగా అంతటి శ్రీనివాస్ గౌడ్,104వ బూత్ అధ్యక్షులుగా పాలకూర్ల లింగస్వామి గౌడ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మా బూత్ లలో భారతీయ జనతా పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు వంగరి రఘు,మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,గొల్లూరు యాదగిరి సాగర్,వీరమళ్ళ జంగయ్య గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,ఏలే నర్సింహా,సికిలంమెట్ల వెంకటేష్, చిలివేరు సాయిబాబా,అచ్చిని ప్రవీణ్, జెటబోయిన గంగరాజు, సంగిశెట్టి నరేష్,సింగం భాస్కర్, ఇటుకల అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్) :** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి ఆదర్శ కాలనీలో ఉన్న బస్తీ దవాఖాన దగ్గర శాస్త్రిపురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ నేత, ఆధ్వర్యంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో గతంలో ఉన్న కిటికీ అద్దాలు, లైట్లు, బాత్రూం టైల్స్ తదితర సమస్యలను బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు అక్కెం రాఘు యాదవ్ తన సొంత నిధులతో పరిష్కరించారు. ఈ చర్యతో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయి.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ మాట్లాడుతూ... మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వం ప్రజల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంది. ఆమె జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గర్వంగా ఉంది. బస్తీ దవాఖానకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో యూత్ నాయకులు అక్కెం రాఘు యాదవ్ చేసిన కృషి ప్రశంసనీయం. ఇలా అందరూ కలిసి పని చేస్తేనే ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక



నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు బస్తీ దవాఖానలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. ఇప్పుడు అక్కెం రాఘు యాదవ్ గారి చొరవతో వీటి పరిష్కారం జరిగింది. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. ఇలా ప్రజల సమస్యలపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయం, అంటూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, మైస్ రెడ్డి, అరుణ్ ముదిరాజ్, కొంపల్లి జగదీష్ నేత, భూవ్వమ్మ, సురేష్ ముదిరాజ్, అత్తర్, ఈశ్వర్ నేత, వెంకటేష్, రాజు, స్వప్న, చంద్రకళ, నికిత తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు పాదాచార్లకు నరకంగా మారిన కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1, 5

**చిన్నచిన్న వాణిజ్య సముదాయలతో ట్రాఫిక్ జామ్**

**కాలనీవాసుల, వాహనదారుల అవస్థలు తీర్చండి**

**జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు**

**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ నుంచి జేఎన్టీయూ వరకు ఉన్న వాణిజ్య సముదాయాలు వల్ల కాలనీవాసులు ఇబ్బందులను స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు గమనించారు. రోడ్ నెంబర్ వన్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న అనధికృత వాణిజ్య సముదాయాల వల్ల స్థానికుల రాకపోకలకు, పార్కింగ్ కి ఇబ్బంది కలుగుతుందని, అంతేకాకుండా ఆ వాణిజ్య సముదాయాల్లో రద్దీని ఆసరాగా చేసుకొని పోకిరీలు మహిళలను వేధిస్తున్నారని అన్నారు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలు చేరుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నింటినీ గమనించి మాధవరం కాంతారావు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, నర్వ పవన్, తోట రమేష్, సుధా రవి, రేవతి, గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంత్ రెడ్డి, ప్రేమ్,



తదితరులు పాల్గొన్నారు. సమస్యలన్నీ విని తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకొని యెడల కాలనీవాసులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామనీ మాధవరం కాంతారావు హెచ్చరించారు

# ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ జన్మదిన ఘనంగా వేడుకలు



**గండిపేట్: (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్లోని ఆయన నివాసంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ను శాలువాతో ఘనంగా సత్కరించిన అనంతరం, జన్మదిన కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, ప్రజల ఆశీర్వాదాలతో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని నేతలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలే నాకు ప్రేరణ. ప్రజాసేవే నా ధ్యేయం. ఈ పుట్టినరోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పేర్కొ

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** మంచిని మైకులో చెప్పమన్నట్టు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజోప కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్ళి విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ%శీ% అల్వాల్ సర్కిల్ వివిఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన వాటిని, ఇవ్వని వాటిని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలది అన్నారు. రాజ్యాంగం మూల స్వరూపాన్ని మార్చాలని చూడడం దారుణమని దీనికి కాంగ్రెస్ పార్టీ అంగీకరించబోదని రమేష్ పేర్కొన్నారు.





# మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోదీ బిజెపి పాలనపై 'మేడే' అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో మే డే పురస్కరించుకొని సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారత స్వాతంత్ర పోరాటానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలకు అనేక హక్కులు అవకాశాలు ఉన్నాయని వాటిని తొలగించేందుకు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్రలను చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సాయి రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగురి నరసింహ, కేసాని మల్లేశం, సిఐటియు నాయకులు ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి, %బ%పొట్ట మల్లయ్య, సుర్కంటి యాదిరెడ్డి, కీసరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్యంశ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి బాలికల రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంప్‌ను జ్యోతి ప్రజ్వళన చేసి డిఇఓ కుమార్ ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, డ్యాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్, పెయింటింగ్స్ మొదలైన అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అంశాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 20 కేజీబీవీల నుంచి విద్యార్థినులు శిక్షణకు రావడానికి కృషి చేసిన కేజీబీవీల ప్రత్యేక అధికారులను, ఉపాధ్యాయులను డిఇఓ అభినందించారు. ఈ క్యాంప్ 15 రోజులపాటు సక్రమంగా నడిపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిసిడిఓ శోభారాణి, కల్వకుర్తి యంఈఓ శంకర్ నాయక్, కల్వకుర్తి కేజిబివీ ప్రత్యేక అధికారి రమాదేవి, జిల్లాలోని వివిధ కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బిజెపి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం.

- ప్రజలను చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యం.
- ఏడాదిలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశాం.
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.






**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** బిజెపి కేంద్ర ప్రభుత్వ కుట్రలను కాంగ్రెస్ పార్టీ సాగనివ్వదని అందుకే గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల రూపంలో ప్రజలను చైతన్యపరిచి కేంద్రంపై తిరుగుబాటు చేసి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కుట్రలను తిప్పికొడదామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని కోనాయిపల్లి సంతాపూర్ గ్రామాల్లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. జై బాపు జై భీం అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటైన సభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్రీయ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ సవరణ పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కుట్రలను ప్రజలకు గ్రామ గ్రామాన పాదయాత్ర ద్వారా వాస్తవాలను నిగ్గు తేల్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఈ పాదయాత్రను చేపట్టిందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఖానున్ మార్చే కుట్రలు చేస్తుందని రాజ్యాంగ సవరణ ద్వారా వారికి అనుకూలంగా పరిపాలన మార్చుకునే ప్రయత్నం చేస్తుందని, భారతదేశన్ని ఏక చత్రాధిపత్యంతో పాలించేందుకు రాజ్యాంగం అడ్డుగా ఉందని భావిస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యపరిచే కుట్రలు చేస్తే సహించేది లేదని అన్నారు. కులమత జాతి వర్గ విభేదాలను రెచ్చగొట్టి భారతదేశాన్ని ముక్కలు చేసి పాలించేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని ఈ సందర్భంగా వివరించారు. ఏడాదిన్నర సంవత్సరంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బసౌకర్యం, పేదలకు 500లకు సిలిండర్, నిరుపేదలకు ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, గిరిజనుల ఆత్మగౌరవమైన గోర్ బోలి భాషకు చట్టబద్రత లాంటి ఎన్నో కార్యక్రమాలను తీసుకోవచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు, బాబర్ ఖాన్, డైరెక్టర్స్ కరుణాకర్, భాస్కర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, రాజు, అంజయ్య, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కోనాయుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్యార సురేష్, జంగయ్య సొప్పరి, నరసింహ రెడ్డి, నరేందర్, మహేందర్, హకీమ్, మహిళల నాయకులు అనసూయ, మహిళా నాయకురాలు, రాణి, లలిత, కళమ్మా, లలితమ్మ, మణెమ్మ, నర్సమ్మ, అరుణమ్మ, ఇబ్రహీం, హరిశ్వర్ రెడ్డి, పర్వతాలు, బిస కరుణాకర్, గోపాల్, నాగేష్, పండు, నర్సింలు, దర్శన్, కృష్ణయ్యా, భీమయ్య, పవన్ రెడ్డి, శ్రీను, రంగు శంకర్, కొత్తపేట ఎండి ఉస్మాన్, మామిడి అంజయ్య, బాలరాజ్, రఘు గౌడ్, పుట్నాల రాజు, జంగయ్య, కుంటి కృష్ణ, రాజు, పుట్నాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..

# పహాల్గమ్ ఉగ్రదాడి హిందూ సమాజంపై జరిగిన దమనకాండ

**అక్రమ వలసదారులు భారత్ దేశాన్ని వీడాల్సిందే**

**బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి**




**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** పహాల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుంది. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఇప్పటికే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాటు భారత దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిన సంగతి తెలిసిందే, ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను వెంటనే భారతదేశాన్ని వీడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలు, ఫ్లెక్సీలు, ప్లెకార్డులు పట్టుకొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పహాల్గమ్ ఘటన దురదృష్టకరమనీ, ఇది హిందూ సమాజంపై జరిగిన దమనకాండ అని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని మూలాలు పాకిస్థాన్ దేశంతో సంబంధాలు ఉంటున్నాయని, అందుకే మోదీ ప్రభుత్వం ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను ఇంకా భారత దేశంలోనే ఉండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భేషరతుగా భారతదేశాన్ని వీడాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని అక్రమ వలసదారులను వెనక్కి పంపాలని ఇది మన దేశ భద్రతకు సంబంధించిన విషయమని, భారత పౌరులందరూ ఈ సందర్భంగా బాధ్యతగా వ్యవహరించాలని అనుమానాస్పద వ్యక్తుల ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారికి జాతీయ పురస్కారం

**బాలానగర్, మే 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షులు బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారి సామాజిక సేవల్లో, విశ్వబ్రాహ్మణ రంగంలో విశేష కృషి చేసినందుకు మాచవరం సేవా ఫౌండేషన్ వారి (స్వర్ణ కంకణ) జాతీయ పురస్కారం 2025తో సత్కరించి శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి సభ్యులు బ్రహ్మశ్రీ కాసా రెడ్డప్ప చారికి జాతీయ పురస్కారం అందజేసి సన్మానానించారు. సృష్టికి మూలమైన విశ్వకర్మలు సకల ప్రాణికోటిని సృష్టించు జగత్పతి విశ్వకర్మ యొక్క ఆవిర్భావం ఈ సృష్టికి పూర్వమే స్వయంభువుగా వెలసిన రూపమే విశ్వకర్మ అని, అసలు విశ్వకర్మలు అంటే ఎవరు. వీరి పూర్వాపరాలు ఏమిటి ? అని పరిశీలిస్తే ! పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో, పది చేతులతో స్వయంభూగా అవతరించిన రూపం అన్నారు. ఈ సందర్భంగా ఎస్. చిరంజీవి చారి, కె. సుధాకర్ చారి, ఎస్. గోవింద చారి, డి. హేమసుందర్ చారి, సీహెచ్. రవికాంత్ చారి, ఎ. ఆనంద్ చారి, డి. వేణుగోపాల్ చారి, జె. భరత్ కుమార్ చారి, వి. మల్లయ్య చారి సేవా సమితి సభ్యులందకు ధన్యవాదాలు తెలిపారు.

## భరత్ నగర్ కాలనీ లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర

**బాలానగర్, మే 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీ ఎస్పీ నగర్ లో నెలకొన్న స్థానిక సమస్యలపై సోమవారం సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా స్థానికులనుండి మంచినీటి లో ప్రెషర్, విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతునాయని, ఇంటి కిరాయిదారులు వాహనాలు ఇంటి బయట పెట్టడం వల్ల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యుత్ వైర్లకొరకు టీఎస్ పిడీసీఎల్ అధికారులతో పర్యటించి అంచనా వేయించడం జరిగిందని, బడ్జెట్ ను బట్టి పనులు ప్రారంభిస్తామని, ఇంటి యజమానులతో కలిసి పార్కింగ్ సమస్యను పరిష్కరించుకోవాలని, త్రాగునీరు లో ప్రెషర్ సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నగర్ అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ అధ్యక్షురాలు జ్యోతి గౌడ్, రాములు గుప్తా, సంతోష్, కృష్ణారెడ్డి, రాజేష్ శ్రీను ప్రభు, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు

**మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ**

**భువనగిరి, మే 05(క్రైమ్ మిర్రర్):** మే 9, 10 తేదీలలో కేరళ రాష్ట్రంలోని మల్లాపురం పట్టణంలో జరుగుతున్న మహిళ వ్యవసాయ కూలీల జాతీయ సదస్సులో మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా కూలీల సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ మహిళలు అన్ని రంగాలలో వివక్షత గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా రోజురోజుకు మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. మగవారితో సమానంగా పనిచేస్తున్న వేతనం కాడ మాత్రం వివక్షత చూపుతున్నారని మహిళలకు ఒకరకంగా, పురుషుల ఒకరకంగా వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలు వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నప్పుడు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రమకు తగ్గ వేతనాలు లేకపోవడం, మందులు పిచికారి చేసిన చెల్లో పనిచేయడం వల్ల అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నారని, సరైన వేతనాలు లేక సరైన హారము



తినక అనేక జబ్బుల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకమైన వైద్యము మహిళలకు అందించాలని, రక్షణ చట్టం తేవాలని కోరుతూ కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళా కూలీల జాతీయ సదస్సులో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పద్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, గ్రామంలోని వ్యవసాయ కూలీలు అంతటి సత్తమ్మ, మాధవి, సువర్ణ, స్వాతి, కవిత, బొమ్మ కంటి బాలమణి, కొండ పోచమ్మ, అందె అఖిల తదితరులు పాల్గొన్నారు.

## ఏ సమస్య వచ్చినా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటా

**మాజీ కౌన్సిలర్ పంగ రెక్కస్వామి**

**భువనగిరి, మే 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కేంద్రంలోని సీతానగర్,న్యూ రామ్ నగర్ కాలనిలలో అకాల వర్షాలకు మోరీలు,చెత్త,చెదారంతో జామై ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఇది గమనించిన మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్య ఉన్న పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సబిత, గోపాల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్, నర్సింగ్ రావు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు





## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ ఊరేగింపు

**కళ్లెం లక్ష్మారెడ్డి గ్రూప్ సభ్యుల వైభవంగా వినూత్న వేడుక**

**గండిపేట్ :( క్రైమ్ మిర్రర్) :** ప్రముఖ రాజకీయ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు కళ్లెం లక్ష్మారెడ్డి గ్రూప్ సభ్యులు. ఈ సందర్భంగా మై ఫీల్ హోటల్ నుండి ఎమ్మెల్యే నివాసం వరకు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. గజమాలలతో, శంఖనాదాలతో, జైజయ కారాలతో నాయకుడికి అంకితభావంతో తమ అభిమానాన్ని చాటారు. ఈ వేడుకలో కళ్లెం లక్ష్మారెడ్డి, పవన్ కుమార్ నేత,పెంటి అనిల్, సురేష్ యాదవ్, బోనకుర్తి రాము నేత, అనిల్ ముదిరాజ్, సంతోష్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. జన్మదిన శుభాకాంక్షలతో పాటు, ఎమ్మెల్యే గారి ప్రజాప్రయోజనాలకు చేసిన సేవలను కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చూపుతున్న చొరవకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు........

## ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్ ను తక్షణమే నూతన కవర్ ఏర్పాటు చేయాలి

**అధికారులకు సూచించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధానరహదరిలో మహాత్మాగాంధీ నగర్ వద్ద మ్యాన్ హోల్ మూత పగిలి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని స్థానిక వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించి వెంటనే నాలా లోని షిల్టు ను తొలగించి నూతన కవర్ ఏర్పాటుచేయాలని జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు. వెంటనే స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, మల్లేష్, అశోక్, ఫారూఖ్, కటికరవి, నాగార్జున, శివ పాల్గొన్నారు.



# హత్నూర, గుమ్మడిదల పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

## స్టేషన్ రికార్డులు, హిస్టరీ షీట్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలి

## కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ ఫ్రాడ్స్ గురించి ప్రజలలో అవగాహన

## యస్.హెచ్.ఒ ప్రజలలో ఉంటూ జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించాలి

## యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 05:** సోమవారం నాడు హత్నూర, గుమ్మడిదల పోలీసు స్టేషన్ల ను జిల్లా ఎస్పీ శ్పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ల పరిసరాలు, బ్యారక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డును తనిఖీ చేస్తూ..అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని నియమించి, రికార్డ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని యస్.హెచ్.ఓ లకు సూచనలు చేశారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, సిబ్బంది అధికారులు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని వారంలో 24 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్, హెల్మెట్ ధరించాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల



నివారణకు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయించాలన్నారు. యస్.హెచ్.ఒ లు వీలైనంత ఎక్కువ సమయంలో ప్రజలలో ఉంటూ, ప్రజలతో సత్ సంబంధాలను కలిగి ఉండాలని, మన చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చేయాలి అన్నారు. విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-పెట్టి కేసులు నమోదు చేయాలని యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేశారు.

# సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్



- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి: ఎండి జహంగీర్
- చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి: గోశిక కరుణాకర్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** కష్టాల కొలిమిలో కాలిన జీవితం. శ్రామిక జనచైతన్యమే తన ధ్యేయం. సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ అని అన్నారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా సోమవారం చౌటుప్పల మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన మార్క్స్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జహంగీర్ మాట్లాడుతూ... సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ అని అన్నారు. కార్ల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడు. ప్రస్తుత జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం, హెగెలియన్ తత్వశాస్త్రం చదువుకున్నారు అని అన్నారు. సమాజం ఆర్థిక శాస్త్రం మాక్సిజన్ ప్రధానంగా రాజకీయాల వంటి వాటిపై మార్క్స్ సిద్ధాంతాలను కలగలిపి మాక్సిజంగా పిలుస్తున్నారన్నారు. మార్క్సిజం ప్రధానంగా మానవ సమాజాలు వర్గ పోరాటాల ద్వారా అభివృద్ధి చెందాయని అన్నారు. మార్క్స్ కార్మిక వర్గ పెట్టుబడిదారీ వ్యవస్థలను కూలదోసి సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటితంగా విప్లవ చర్య చేపట్టాలని వాదిస్తూ క్రియాశీలంగా దాని ఆచరణ కోసం పోరాడాలి అని అన్నారు. మార్క్సిస్టు మేధావి, కార్మిక వర్గ సిద్ధాంతకర్త, కామ్రేడ్ కార్ల్ మార్క్స్ జయంతి నిర్వహించుకోవడమే కాకుండా అతని ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బూరుగు కృష్ణారెడ్డి, గోశిక కరుణాకర్, రాగిరి కిష్టయ్య, నాయకులు బొజ్జ బాలయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, బొడ్డు రాజు, బోయ యాదయ్య, ఎండి. ఖయ్యూం, బావండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, కల్వకుంట్ల శివ, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష, బత్తుల జయమ్మ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

౦ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, మే 05 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ డివిజన్ పరిధిలో ఉన్న రాజీవ్ గాంధీ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో వాటర్ వర్క్స్ డీజీఎం ప్రియ, మేనేజర్ సతీష్ తో కలిసి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ఆవుల రవీందర్ రెడ్డి మంచినీటి లో కాలుష్యం, లోప్రెస్సర్ సమస్య పై రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ లో స్థానికులతో కలిసి సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ,ప్రధాన కార్యదర్శి ఎన్.కె. నరేష్, నాయకులు మండడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, మొహమ్మద్ సోఫీ ,షేక్ అరబ్, కృష్ణ కిట్టు, దుర్గేష్,షహీదా బేగం స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ముఖ్య అతిథిగా విశ్వన్ సాయి హాస్పిటల్ డాక్టర్ సందీప్ కుమార్

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో గల వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన, చలివేంద్రం వద్ద అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి పుట్ట వెంకన్న సహకరించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వన్ సాయి హాస్పిటల్ డాక్టర్ సందీప్ కుమార్ కజ్జం హాజరయ్యారు.. అనంతరం వారి కుమారుడు విశ్వన్ సాయితో పాటు రామగిరి అయ్యప్ప గుడి గురుస్వామి కలిశన్ అశోక్, పుట్ట వెంకన్న, రూరల్ పోలీస్ స్టేషన్ జమీందారు పోతురాజు సురేష్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ, చిన్న వయసులో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సేవా సంస్థ టీం మెంబర్లను అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఫౌండేషన్ చైర్మన్ యాదగిరి గౌడ్ తన శిష్యుడు కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఇలాగే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆశీర్వదించారు. పుట్ట వెంకన్న మాట్లాడుతూ, మజ్జిగ పంపిణీ అవకాశం వరుసగా 2వ వారం కూడా నాకే ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచంద్ర సేవా సంస్థ సభ్యులు కంచర్ల రఘురాంరెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, చర్లపల్లి అశోక్, కట్టెబోయిన సంజీవ యాదవ్, మై విలేజ్ దాబా ప్రొప్రైటర్ వీరేశ్, రమేష్, మహమ్మద్ జానీ, గోపాల్ పాల్గొన్నారు.





## ఘనంగా సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సబిత ఇంద్రారెడ్డిని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎస్ వై ఆర్ కన్వెన్షన్ హాల్ లో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మరియు కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానంజనేయ దేవస్థానం వెదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందించిన మాజీ కార్పొరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్. వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి సందర్శించి రక్తా దానం చేసి తన ఔదార్యాని చాటి శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. యువ నాయకుడు కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లి జన్మదిన సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతలుగా నిలిచే సేవ కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన కార్పొరేటర్లను అభినందించారు. రక్తదానం చేసిన 35 మందికి సబిత ఇంద్రారెడ్డి సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, సినియర్ నాయకులు దయానంద్ ముదిరాజ్, దండు మహేందర్ కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్లో అనుమతుల విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ బృందావనం కాలనీ అల్మాస్గూడ గుర్రం గూడా మాస్టర్ ప్లాన్ రోడ్డుకి గ్రామపంచాయతీ పర్మిషన్ తో జి o2 అనధికార నిర్మాణం జరుగుతున్నదని 2006 నుంచి 2011 గ్రామపంచాయతీ, ఆ తర్వాత నగర పంచాయతీ ఆ తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చిన అయినా ఇంకా గ్రామపంచాయతీ పర్మిషన్ తో నిర్మాణ పనులు ఎలా చేస్తారని దయచేసి ఇలాంటి నిర్మాణాలకు డోర్ నెంబర్ కూడా ఇవ్వద్దని మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కావున తక్షణమే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.



# దేశం పరువు తీయడం రాహుల్ కు అలవాటే..

**రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్రిపెల్లి సత్యమ్...!**



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్ :** అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పౌరాణికంలోని రామాయణంలో రాముడి పాత్ర అంత కల్పితం అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాహుల్ మానసిక పరిపక్వతకు నిదర్శనం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.హిందుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగ చేసుకున్న రాహుల్ ఇస్లాం, క్రైస్తవంలో ఉన్న లొసుగుల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోడీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని మల్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. గొల్లపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై చాలాసార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైన శంఖు, చక్రం, గదా, త్రిశూలం లాంటి ఆయుధాలు ఉంటాయని నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు.భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్లేనని అన్నారు.రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన ప్రపంచానికే మోదీ పెద్దన్న అని అమెరికా అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలు రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రపంచ వేదికపై చాలా దేశాల అధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచింది అన్నారు.నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని సమర్ధించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని అన్నారు. కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్ధాలు చెప్పుతూ దేశం పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెళ్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు కట్ట మహేష్ పల్లె మోహన్ రెడ్డి పాల్గొన్నారు...

## సంస్థ గత ఎన్నికల సన్నాహక సమావేశాలను విజయవంతం చేయాలి

**తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గంలో 2025 మే 6న జరిగే పార్టీ సంస్థ గత ఎన్నికల సన్నాహక సమావేశాలను అన్ని మండల కేంద్రాల్లో కూడా విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహా కోరారు. ఈ సమావేశాలు ఉదయం 10 గంటలకు నారాయణపురం, ఉదయం 11:30 గంటలకు మునుగోడు, మధ్యాహ్నం 01:00 చండూరు, మధ్యాహ్నం 2:30 గంటలకు నాంపల్లి, సాయంత్రం 4:00 గంటలకు మర్రిగూడెం, సాయంత్రం 6:00గంటలకు గట్టుప్పల లలో జరుపబడతాయి అని తెలిపారు. కాబట్టి ఈ సమావేశమునకు పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ కార్యదర్శులు, రాష్ట్ర పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, చౌటుప్పల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక పాండు తదితరులు పాల్గొన్నారు.




## తీర్మానం పొందిన పనులను త్వరగా పూర్తి చేయండి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లకు సంబంధించి అభివృద్ధి పనులకు గతంలో మేయర్ అధ్యక్షతన తీర్మానం పొందిన, అట్టి అభివృద్ధి పనులు వివిధ కారణాలతో నిలిచిపోయావని, నిలిచిపోయిన ఇట్టి అభివృద్ధి పనులను వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందించిన బడంగ్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి.



## మహేశ్వర స్వామి , రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల బ్రదర్స్

**యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సోమవారం రోజున శ్రీ కంఠ మహేశ్వర స్వామి , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కి విచ్చేసిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎం.డి. చామల భాను చందర్ రెడ్డి , చామల ఫౌండేషన్ ఛైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి స్వామి వారికి , అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు . అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించి అందరిని చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు . ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి , మధు, కూరేళ్ల నరేష్ గౌడ్ , కర్రె ప్రవీణ్ , గౌడ సంఘం నాయకులు , గ్రామ ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు

### పెగడపల్లి మండలంలో స్వల్ప భూకంపం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో కొన్ని సెకండ్ల పాటు భూ ప్రకంపనలు సంభవించాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.8 గా నమోదైనట్లు సమాచారం. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యా రు. గతంలోనూ ఇలా పలుమార్లు భూమి కం పించినట్టుగా ప్రజలు చెబుతున్నారు.

### నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

౹- సి ఐ నాగరాజు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సి ఐ నాగరాజు , ఎస్సై ధర్మ ల ఆధ్వర్యంలో నాఖాబంది నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా నంబరు ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను 20 పట్టుకున్నారు నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలను నడపారాదని ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని లేనిచో వాహనాలని జప్తు చేస్తామని సి ఐ హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపరాదని, పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

– ఒకరిపై కేసు నమోదు



**వాజేడు, మే 05, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం....వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద 163వ జాతీయ రహదారిపై సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులతో వాహన తనిఖీలు చేస్తుండగా గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ పై పోలీసు వారిని చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని అతనిని విచారించగా గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన కారం లచ్చిరాం(60), ఎఫ్ జెడ్-ఎస్ యమహా కంపెనీకి చెందిన టిఎస్ 25బి 9937 నెంబర్ గల బైక్ పై 20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను చత్తీస్గఢ్ నుండి తీసుకొస్తున్నట్టు తెలిపాడని, అతనిని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అలాగే ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ఎవరైనా అమ్మిన, తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాకూబ్ పాషా, హెడ్ కానిస్టేబుల్ చంద్రప్రకాష్, నిస్సార్ ఆలీ, కానిస్టేబుల్ మిరాజ్, నరేష్, తదితరులు ఉన్నారు.

# జనం మెచ్చిన నేతకు జన్మదిన శుభాకాంక్షలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాజీ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం భారీ గజమాలతో సబితా ఇంద్రారెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన శు భాకాంక్షల సభ కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు సామ యాది రెడ్డి గార్డెన్ వైపు ప్రాంగణాన్ని మళ్లించారు. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ వేడుకల్లో అతిథులకు ఘన స్వాగతం పలికారు. సబితమ్మకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, బీరప్ప, భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనిల్ యాదవ్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, లలితా జగన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మా కాలనీ సమస్యలను పరిష్కరించండి

**హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్**



**ఎల్బీనగర్ క్రైమ్ మిర్రర్:** హస్తినాపురం డివిజన్లోని కాలనీలో సమస్యల వలయంగా మారింది సోమవారం నాడు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసిన రోషన్ దౌల కాలనీవాసులు డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ కాలనీవాసులు ఎంపీ గారితో మేము రోషన్ దౌల లో మేము గత 40 సంవత్సరాల నుండి సొంత నివాసాలు నిర్మించుకొని కుటుంబాలతో నివాసం ఉంటున్నాం కూలినాలి పని చేసుకుంటూ పేదరికంతో ఇబ్బంది పడుతున్నాం ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ తెగులకు చెందిన వారము దాదాపు ఇక్కడ 600 ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాము మాకు తాగడానికి వాటర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాము మా యొక్క వీకర్ సెక్షన్ కాలనీకి చాలా కాలం నుండి 10 కిలోమీటర్ల దూరం ఉన్న హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్ బి వైశాలి నగర్ చెంపాపేట అధికారులు తాత్కాలిక కోసం రెండు రోజులకు ఒకసారి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు కానీ ప్రస్తుతం వేసవికాలంలో ట్యాంకర్ల మీరు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నాం కావున మా కాలనీకి అతి సమీపం (బాలాపూర్ రోడ్డు శివాజీ చౌక్ చౌరస్తా) 100 మీటర్ల దగ్గర మిషన్ భగీరథ పైపులను నిర్మించి ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేస్తున్న అధికారులు మా కాలనీ కి మాత్రం మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మించక ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇవ్వక మా పేద కుటుంబాలని పట్టించుకోవడం లేదు అని మేము ఇబ్బంది పడుతున్నాము వీలైనంత త్వరలో మాకు వాటర్ సమస్యను పరిష్కరించాలని ఎంపీ ఈటెల రాజేందర్ తో చెప్పడంతో వారు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల లోపే మీ కాలనీకి వస్తామని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాలు కాలనీవాసులు బోధన్ యాదగిరి, కాలనీ అధ్యక్షురాలు పెద్దిరెడ్డి శిరీష, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, జె రవి, కె మహిపాల్ రెడ్డి, ఆకాష్ పాల్గొనడం జరిగింది.